జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

గురువారం | 16 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## అన్న ప్రసాద కార్యక్రమం



**నస్పూర్, జనవరి 15 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ సిరికే నస్పూర్ కాలనీలో గల శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయంలో సంకష్టహర చతుర్థి తేదీ:17-01-2025. శుక్రవారం రోజున సాయంకాలం గణపతి పూజ తదనంతరం అన్న ప్రసాదం ( అన్నదానం ) కార్యక్రమం కలదు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క అన్న ప్రసాదం కార్యక్రమమును విజయవంతం చేయగలరు. ఈ యొక్క అన్న ప్రసాదం కార్యక్రమానికి జగ్గం చైతన్య రాజేశ్వరి తండ్రి లింగయ్య కుమారుడు శ్రీ సత్య రుద్రాంక్ష్ 3016/ -రూపాయలు, కృష్ణవేణి శంకరయ్య 500/ -రూపాయలు, వెల్దండి సుష్మా రమేష్ సిద్దిపేట 50 కేజీ బియ్యం, నేతుల లలిత నవీన్ కుమార్ 500/ – రూపాయలు ఎస్ఆర్పి, కొల్లూరి సరోజన గంగన్న 25 కేజీ బియ్యం, వారాహి జువెలర్స్ మంచిర్యాల 2016/ – రూపాయలు అన్నదాన సహాయం కోసం సమర్పించినారు. ఇతర పరిసరాల ప్రాంత భక్తజనులు ధన రూపేనా, వస్తు రూపేనా, ఇవ్వదలచిన వారు. దేవాలయ కమిటీ ట్రెజరర్ కుందారపు రమేష్‌కు 9440761708 ఫోన్ నెంబర్ కి తెలియజేయగలరు.




నేటి నుంచి ..

2 లో..

# నాలుగు ప్రభుత్వ పథకాల అమలుకు శ్రీకారం

**నేటి నుండి 20 వరకు ఫీల్డ్ వెరి ఫికేషన్ - లబ్ధిదారుల ముసాయిదా జా బితా తయారీ**

**ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు, 25 వరకు డేటా ఎంట్రీ**

**26 నుంచి పథకాల అమలు ప్రారంభం**

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఫిర్యాదు లు, అభ్యంతరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004251939**

**సూపర్ చెక్ నిర్వహించాలి - వార్డు, గ్రామాలలో ఫీల్డ్ వెరిఫి కేషన్ పకడ్బందీగా జరగాలి**

**గ్రామాలలో టామ్ టామ్ వే యించాలి -జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల జిల్లా ; బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో అందిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారుల వివరాల నమోదులో రైతు భరోసా, రేషన్ కార్డు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తాండూరు మండలంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంను సందర్శించి బెల్లంపల్లి రాజస్వ మండల అధికారితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని, ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా

మిగతా 2 లో...

## ఇచ్చోడను ఒక మోడల్ గా తీర్చి దిద్దుతాం

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ



**ఇచ్చోడ రూరల్ జనవరి 15, (ప్రజా జ్యోతి )**

ఇచ్చోడను మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని బోత్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశా రు. బుధవారం ఇచ్చోడలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఇచ్చొడ మండల కేంద్రంలో గల మదర్సా దారులుమ్‌లో ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 10 లక్షలతో, ఇస్లాంపుర కాల నిలో రూ. 15 లక్షలతో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ప్రారంభించారు. ముందుగా మదర్సా పిల్లలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముచ్చటించారు. ఈ సందర్భం గా మదర్సాకు విచ్చేసిన ఎమ్మె ల్యేకి కమిటీ సభ్యులు ఘనం గా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ ఇచ్చొడ పట్టణాన్ని ఒక మోడల్ ఇచ్చొడగా తీర్చిదిద్దుతామని, కాలనిలో ముందుగా గ్రావెల్ రోడ్లు వేసి రానున్న రోజుల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైన్లు నిర్మిస్తామని అన్నారు. మదర్సాకు ఎలాంటి అవసరం ఉన్న కమిటీ సభ్యులు సంప్రదించవచ్చని అన్నారు. ఈ కా ర్యక్రమంలో మండల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రజా ప్ర భుత్వం నిరంతరం కృషి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 15, (ప్రజా జ్యోతి )**

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోం దని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూ రు మండల కేంద్రం లోని ఎంపీ డీవో కార్యాలయంలో 26 మం ది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక భా రం తగ్గుతుందని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభు త్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజలందరూ సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థి కంగా ఎదగడానికి ప్రజా ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపడు తుందన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ని రంతరం పాటు పడుతోందన్నా రు. కళ్యాణ లక్ష్మి చెక్కులను సకాలంలో బ్యాంకులలో జమ చేసు కొని, ఆ డబ్బులను వృధా చేయకుండా మంచి పనుల కోసం వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మ హిళలు తదితరులు పాల్గొ న్నారు.

## లేగ దూడపై కుక్కల దాడి



బోథ్, జనవరి 15 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో మంగళవారం సామ శ్యామ్ సుందర్ రెడ్డి కి చెందిన లేగ దూడపై కుక్కలు దాడి చేయడంతో లేగ దూడ గాయపడినట్లు బుధవారం తెలిపారు. ఇటువంటి సంఘటనే గ్రామంలో జరగడం ఇది రెండవసారి అని చెప్పారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన షేక్ పెద్దమొహీనుద్దీన్‌గొర్రెపైముందు రోజు కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. ముఖ్యంగా గ్రామంలో రోజు వ్యవధిలో ఇటువంటివి ఘటన జరగడం రెండోసారి చోటు చేసుకోవడం పట్ల కాలనీవాసులు భయాందోళనలు వ్యక్త పరుస్తున్నారు. అలాగే గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటి వల్ల పిల్లల పరంగా అనుకోని ఘటనలు జరుగుతే ఎవరూ బాధ్యులని వాటి నియంత్రణకు గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు కుక్కలను అరికట్టే విధంగా వాటి కట్టడికి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. అలాగే కుక్కల నియంత్రణకు వీలైనంత త్వరలో చర్యలు చేపట్టాలని, మరిన్ని ఘటనలు జరగకముందే అధికారులు చొరవ తీసుకోవాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

## సంక్రాంతి పండుగ కు ఎంతో విశిష్టత ఉంది

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 15, (ప్రజా జ్యోతి)

ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగకు ఎంతో వి శిష్టత ఉందని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ నేప థ్యంలో స్థానిక కొలిపురలో స్థానికులతో కలిసి ఉత్సాహంగా పతంగులను ఎమ్మెల్యే ఎగర వేశారు. అంతకు ముందు స్థా నికులు ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, రైతులు పాడి పంటలు సిరిసంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నా రు. వీరితోపాటు బిజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయ కులు జోగు రవి, విజయ్, మ యూర్ చంద్ర, అర్జున్, అశోక్ రెడ్డి, నిఖిల్ తదితరులున్నారు.

## అడనేశ్వర సేవాశ్రమంలో మహాసమాధి దినోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 15, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ లోని అడనేశ్వర సేవాశ్రమంలో 38వ మహా స మాధి దినోత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నడుమ ఘణంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. గత వారం రోజులుగా శ్రీ సద్గురు అడనేశ్వ ర్ గ్రంథ సప్తాహ జరుపుతు న్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సద్గురు అడనేశ్వర మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసి మహాహారతి అందచేశారు. భారత దేశ సం స్కృతి ఔన్నత్యం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని సూచించా రు. ఆశ్రమ అభివృద్ధికి, రోడ్ సౌకర్యం మంజూరుకి తన వం తు కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో బిజె పి నాయకులు జోగు రవి, ఆ కుల ప్రవీణ్, మురళీధర్, తది తరులు పాల్గొన్నారు.

# ఆడనేశ్వర సేవాశ్రమంలో పూజలు చేసిన మాజీ మంత్రి





ఆదిలాబాద్ బ్యూరో జనవరి 15, (ప్రజా జ్యోతి)

పట్టణంలోని దాదాజీ నగర్ లో గల సుశ్రీ నిలోమా అడనేశ్వర సేవాశ్రమంలో 38వ మహా స మాధి దినోత్సవ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తుల నడుమ జరిపా రు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో పూజలు నిర్వ హించడంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జో గురామన్న ఆశ్రమాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశా రు. బుధవారం మహా హారతి అందచేయగా అమెరికా నుండి వచ్చిన భక్తులు సైతం బృహత్ కార్యంలో పాలు పంచుకున్నారు. జిల్లాతో పాటు మహారాష్ట్ర నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇక ఈనెల ఎ నిమిదవ తేది నుండి ఆశ్రమం లో శ్రీ సద్గురు అడనేశ్వర్ గ్రంథ సప్తాహ నిర్వహించగా బుధవారం సద్గురు అడనేశ్వర మహా రాజ్ కు ప్రత్యేక పూజలు చేసి మహాహారతి అందచేశారు. నిలోమా తాయి ప్రవచనాలను భక్తులు శ్రద్ధగా ఆలకించారు. ఈసందర్భంగా భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయగా మాజీ మంత్రి జోగు రామన్న వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నా రు. భక్తులకు భోజనం వడ్డిం చిన అనంతరం మహా ప్రసా దాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మి క మార్గంలోనే మానసిక ప్రశాం తత లభిస్తుందని ఈ సందర్భం గా మాజీ మంత్రి జోగురామన్న పేర్కొన్నారు. భక్తి భావనతో స న్మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సంత్ సద్గురులు చూపిన బా టలో పయనించాలని సూచిం చారు. ఇక్కడి అన్నదాన కార్య క్రమాలు ఎంతగానో ప్రావీణ్యం పొంది ప్రతి ఒక్కరిని ఆలోచిం పజేస్తాయని వారు చేస్తున్న కృ షికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్జగిరి నా రాయణ, మెట్టుప్రాహ్లద్, బట్టు సతీష్, స్వరూప రాణి, కరుణ, కార్యనిర్వాహకులు సచిన్ దేశ్ పాండే, సందేశ్ దేశ్పాండే, శ్రీరా మ్ పసత్కర్, బొడ్డు నారాయ ణ, ఇస్తారి గుండ తదిత రులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతుల అందజేత



బోథ్, జనవరి 15 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలం లోని సంక్రాంతి పండుగ సంద ర్భంగా ఘన్‌పూర్ జాగృతి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ క్రమంలో బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని బుధవారం కబడ్డీ విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఐకమత్యంతో ఉండి క్రీడ స్ఫూర్తిని చాటడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆటలతో పాటు చదువులలో రాణించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఘన్ పూర్ విడిసి అధ్యక్షులు బీంరావు కబడ్డీ మ్యాట్ కావాలని కోరగా మ్యాట్ నీ అందజేస్తానని తెలిపారు. అంతే కాకుండా విడిసి వారు గ్రామంలో కమ్యూనిటి హాల్, లైబ్రెరీ, సీసీ రోడ్లు, డ్రైనేజీ ల సమస్యల విషయమై విన్నవించారు. దీంతో ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకపోయి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, సాకారం, మాజీ ఎంపీటీసీ రొహిదాస్, బోథ్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, సంతోష్, ఈశ్వర్, తుల హరిష్, చిన్నయ్య, నరేందర్ బీ అర్ ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రేపటి తరానికి మహనీయుల ఆలోచనలు అవసరం బానోత్ గజానంద్ నాయక్



నార్నూర్ జనవరి 15 (ప్రజా జ్యోతి)

సమాజంలోని మహనీయుల ఆలోచనలు రేపటి తరానికి అవసరమని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు నార్నూర్ మండలంలోని మలంగి గ్రామంలో తన స్వంత ఖర్చులతో సేవాలాల్ ఆడిటోరియం నిర్మిస్తున్న, దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్ ను తన స్వగృహంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. సేవాలాల్ జీవిత చరిత్రను సమాజానికి తెలియజేయాలనీ ఆలోచనతో ముందుకు రావడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఆయన వెంటపంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్, జేఏసీ మాజీచైర్మన్ ఉత్తం రాథోడ్, డి ఈ ధర్మేందర్ ఆడే, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



బోథ్, జనవరి 15 (ప్రజా జ్యోతి)

ఇటీవల పదవీ విరమణ పొందిన పలువురు ఉపాధ్యాయులకు సోనాల ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఇదాపు పోశెట్టి రిటైర్డ్ ఎంఈఓ గాజుల పోతున్న రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కృష్ణ పెల్లి రాజేషుడు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ లను సన్మానించినట్టు తెలిపారు. ఉపాధ్యాయ సంక్షేమ సంఘం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో చేసినటువంటి అమోఘమైన సేవలు చాలా గొప్పవాని అంకితభావంతో పనిచేసే ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ అధ్యక్షులు రామగిరి ప్రకాష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

## పాత్రికేయ నూతన కార్యవర్గన్ని సన్మానించిన తుల అరుణ్



బోథ్, జనవరి 15 (ప్రజా జ్యోతి)

ఇటీవల బోథ్ మండలములోని బోథ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి గా ఎన్నిక అయిన సూది నరేష్, జనరల్ సెక్రటరీగా రమణ గౌడ్, కోశాధికారి లింగంపల్లి సంతోష్ , నూతన కార్యవర్గ సభ్యులను తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణం కోసం చొరువ చుబుతానని మీకు అన్ని విధాల అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, తుల అజయ్, హరిసింగ్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి



**జన్నారం జనవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్ )**

జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పూర్తిగా నిర్వహించాలని తహసిల్దార్ C. రాజ మనోహర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులతో పాటు సంక్షేమ పథకాలపై పూర్తి సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి. రామ్మోహన్, ఎంపీ ఓ. జలంధర్, ఆర్ ఐ లు. భానుచందర్, గంగజల, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సన్నిదానంలో మకరవిళక్కు పూజలు

**–అయ్యప్ప దీక్షలు విరమించిన భక్తులు**



**నస్పూర్, జనవరి 15 (ప్రజాజ్యోతి ):**

శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానంలో బుదవారం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు మకరవిళక్కు పూజలు, సంక్రాంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీ అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు, అయప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మన్, ఉపాధ్యక్షుడు జక్కెన రమేష్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ల ఆద్వర్యంలో అయ్యప్ప సేవా సన్నిదానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శభరిమళ అయ్యప్ప సన్నిదానం వద్ద పొన్నంబళ రేడుపై దర్శన మిచ్చిన మకర జ్యోతిని ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులు వీక్షించారు. అఖండ భజనతో అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తి పారవశ్యంలో తేలిపోయారు. అనతరం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మన్ మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానంలో 41 రోజులు దీక్షలు చేపట్టి అయ్యప్ప స్వామి పూజలు చేసి శభరిమలకు వెల్లిరావడం జరిగిందని చెప్పారు. బుదవరం 30మంది అయ్యప్ప దీక్షలు విరమంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గాదాసు రాజు, దాసరి నవీన్, కళ్యాణ్, బజ్జూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**సిరికొండ జనవరి 15, (ప్రజా జ్యోతి )**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అన్ని రకాలుగా మేలు చేకూ ర్చేందుకు ప్రజా ప్రభుత్వం అ హర్నిశలు కృషి చేస్తుందని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం సిరి కొండ మండల కేంద్రంలోని ఎం పీడీవో కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచు లకు వరమని అన్నారు. ఈ పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. మహి ళలకు ఉచిత బస్సు ప్రయా ణం, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెం టు, 2 లక్షలలోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు నూతన రేషన్ కార్డుల ను మంజూరు చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో అధి కారులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 18 వ వార్షికోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**క్రికెట్ టౌర్నమెంట్ విజేతలకు బహుమతులు**



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 15, (ప్రజా జ్యోతి )**

భీంపూర్ మండలంలోని నిపా ని గ్రామంలో గత మూడు రోజు ల నుండి జరుగుతున్న శ్రీ వెంక టేశ్వర స్వామి ఆలయ 18వ వార్షికోత్సవంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారు లు ఎమ్మెల్యే కి సన్మానించి ఆశీ ర్వదించారు. వార్షికోత్సవ జాతర విరాలంగా రూ. 50,000/– సొంత డబ్బులను అందజే శారు. అనంతరం గ్రామంలో నిపా ని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టౌర్న మెంట్ లో విజేతలుగా గెలిచిన టీమ్ లకు మొదటి బహుమతి నిపాని గ్రామానికి చెందిన రావ న్ యూత్ రెండవ బహుమతి గెలిచిన శ్రీ చైతన్య యూత్ కి ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ ద్వారా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ 11 11/– ను అందజేశారు. అనం తరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు క్రీడ లతో పాటు భక్తి మార్గంలో కూ డా భాగస్వాములు కావాలని ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరకు హాజరయ్యే అవకా శం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



## 4వ రోజు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహణ

**జనవరి 20న ఛలో కలెక్టరేట్ కు – సీఐటీయూ పిలుపు**

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి )**

బెల్లంపల్లి ప్రభుత్వ 100 పడకల ఏరియా ఆసుపత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడం, పిఎఫ్, ఈఎస్ఐ లో కోత విధించడం జరుగుతుంది. దినిపై చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం రోజున 4వ రోజుకు చేరింది. అస్పత్రి లో నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించిన కార్మికులు. జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి. లేకుంటే జనవరి 20న ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమంలో అస్పత్రి అవుట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కేంద్ర మంత్రి



**ఇచ్చోడ రూరల్ జనవరి 15, (ప్రజా జ్యోతి )**

ఇచ్చోడ మండల బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమూద్ ఖాన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న మాజీ కేంద్ర మంత్రి స ముద్రాల వేణు గోపాల్ చారి మృతుని ఇంటికి వెళ్ళి కుటుం బ సభ్యులను పరామర్శించా రు. మృతి కి గల కారాణాలు అడిగి తెలుసుకున్నారు. ఏ మాత్రం అధైర్య పడవద్దని, కుటుంబ సభ్యుల కు అన్ని విధాలా అండగా ఉంటానని వేణుగోపాల్ చారి బరోసాని చ్చారు. వేణుగోపాల్ చారి తో కలిసి పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు చిలు కూరి భూ మన్న, ఇచ్చోడ మం డల ప్రెసిడెంట్ కల్లెం నారాయ ణ రెడ్డి, ఇచ్చోడ మండల వ ర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి చోళె ప్రభాకర్, బోథ్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, ఇచ్చోడ టౌన్ ప్రెసిడెంట్ విజ య సింగ్, సిరికొండ మండల ప్రెసిడెంట్ షేక్ ఇమాం, మాజీ ఎంపిటిసి బగునూరి మాధవ్ పటేల్, జాహిద్, ఎస్టీ సెల్ చైర్మన్ నాగరాజు, సీనియర్ నా యకులు మహబూబ్, షేక్ వహీద్, మేరాజ్ , గోనె లక్ష్మి, కలీం, షఫీ హైమత్, మహబూ బ్, జాంటీ, పోత రెడ్డి, బత్తుల అశోక్, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో జవాన్ల సేవలు మరువలేనివి







**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి )**

దేశ రక్షణలో జవాన్ ల సేవలు మరువలేనివని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ అన్నారు బుధవారం ఆర్మీ దినోత్సవం సందర్భంగా శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్ ) లో విధులు నిర్వహిస్తున్న తాండూరు మండల కేంద్రము సుభద్ర నగర్ కి చెందిన ఆర్మీ జవాన్ పుప్పాల లక్ష్మన్ ను మాదారం టౌన్ షిప్ కు చెందిన ఆర్మీ జవాన్ గోనె రాజేంద్రప్రసాద్ త్రిపుర నూటనలభై బెటాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8 2011లో మృతి చెందారు వారి తల్లి గోనె రాజమ్మను శాలువాతో సత్కరించి స్వీట్స్ అందజేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆర్మీ జవాన్ లు ప్రాణాలను ఫణంగా పెట్టి బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు కుటుంబానికి దూరంగా ఉండి చలి ఎండలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆర్మీ సేవలు కొనియాడారు. 145 కోట్ల ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉన్న జవాన్ లకు ఎంత చేసినా తక్కువే అన్నారు 1948 జనవరి 15న కమాండర్ కరియప్ప బాధ్యతలు స్వీకరించారని వారికి గుర్తుగా ఏటా ఆర్మీ దినోత్సవం నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తాండూర్ కార్యదర్శి మని కృష్ణ కోశాధికారి రచకొండ మహేష్ సభ్యులు సామా రమేష్ కాసం భాస్కర్ వూటురి నరేష్ పుల్లూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం

**--జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



*మంచిర్యాల ప్రతినిధి... జనవరి 15... ప్రజాజ్యోతి.*

జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఆడించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.మంచిర్యాల-వరంగల్-ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను అధికారుల నుండి సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు...



*బెజ్జూర్ జనవరి 15(ప్రజాజ్యోతి)*

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలయ్యాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గిన్నెలేటి గ్రామానికి చెందిన మోర్లె దివాకర్ బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో తీవ్ర గాయాలయ్యాయి. మోర్ల దివాకర్ కుకుడ గ్రామంలో నుండి బెజ్జూర్ కు అమ్మమ్మగారింటికి వస్తుండగా బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి. బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్షతగాత్రుని తరలించారు మెరుగైన వైద్యం కోసం కాగజ్నగర్ ఆసుపత్రికి అంబులెన్స్ తరలించారు.

# జనహిత సేవలు అభినందనీయం





**బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్.**

*బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి)*

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 308 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. జనహిత సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నిత్య జనగణమన జాతీయ గీతాళాపన కార్యక్రమం, చలి వేంద్రం ఏర్పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సభ్యులు అన్నదాత బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ని శాలువతో సన్మానించి మెమోంటో అందజేసి సత్కరించారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 308 వ సారి దాత బెల్లంపల్లి ఏసిపి ఏడెల్లి వాణి-రవి కుమార్ దంపతుల కుమారుడు ఏడెల్లి సాయి చరణ్ 23 వ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు మరియు నానమ్మ నర్సమ్మ, అన్నయ్య సాయి చందన్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి ఎన్ జి ఓ బెల్లంపల్లి బాద్యులు హనుమాండ్ల మదుకర్ మరియు జనహిత సేవా సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, పూదరి నగేష్‌గౌడ్,సాయి ఈశ్వర్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా ర్యాలీ ఘడ్ పూర్

**జంగిల్ సఫారీ (వైల్డ్ లైన్) ను ప్రారంభించిన**

**-ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**--ర్యాలీ గడ్పూర్ లో జంగిల్ సఫారీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

**--అటవీ ప్రాంతంలో జంగిల్ సఫారీ రైడ్ చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు**





*మంచిర్యాల ప్రతినిధి... జనవరి 15...ప్రజాజ్యోతి.*

మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. వన్యప్రాణుల అడుగుజాడలు అరుదైన పక్షులు వేలాది రకాల వృక్షజాతులను వీక్షిస్తూ ప్రయాణం చేయడం మధురానుభూతి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే దంపతులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. జిల్లా డి.సి.సి అధ్యక్షురాలు కొక్కిరాల. సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ రేంజ్ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని హాజీపూర్ మండలం ర్యాలీ గడ్పూర్ గ్రామ అటవీ ప్రాంతంలో జంగిల్ సఫారీ (వైల్డ్ లైన్) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా శిలపలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి జంగిల్ సఫారీ ని ప్రారంభించారు. అటవీ శాఖ వాహనంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు, అటవీశాఖ అధికారులతో జంగిల్ సఫారీ రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అటవీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.మంచిర్యాల జిల్లాలో శ్రమించి ఎన్నో రోజులుగా జంగిల్ సఫారిని లక్షింపేట రేంజ్ కావాలి టైగర్ జోన్ హాజీపూర్ మండలం ర్యాలీ గడ్ పూర్ లో అనుమతి కొరకు కృషిచేసిన అటవీ అధికారులను అభినందించారు. జిల్లా లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ర్యాలీ గడ్ పూర్ లో జంగిల్ సఫారీ నీ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అటవీ సంపద కాపాడేందుకు అటవీ అధికారుల కృషి అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో పర్యాటక కేంద్రంగా అవతరించబోతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఎఫ్ ఆశిష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా లక్షిత్ పేట కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో పులుల సంచారం ఉందన్నారు. అంతేకాకుండా నెమళ్లు, దుప్పులు, జింకలు, అరుదైన పక్షులు ఈ అటవీ ప్రాంతాల్లో ఉండడం విశేషం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో వన్య ప్రాణుల సంరక్షణ కోసం నిరంతర గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ర్యాలీ ఘాడ్ పూర్ లో జంగిల్ సఫారీ కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. పర్యాటకులకు మరింతగా ఈ అటవీ ప్రాంతం అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు అడవుల సంరక్షణ, వన్యప్రాణులను కాపాడుకోవడం , వినోదంతో పాటు విజ్ఞానం అందించడానికి ప్రాముఖ్యత సంతరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ గౌడ సంఘం ఆధ్వర్యం లో సన్మానం

*జన్నారం జనవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్)*

జన్నారం :జన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికయిన కవ్వాల్ గ్రామానికి చెందిన గౌడ కులస్తుడు గర్వందుల సత్యాగౌడ్‌తో పాటు అదే గ్రామానికి చెందిన మరో డైరెక్టర్ బోడ తిరుపతి ని కవ్వాల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మును ముందు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని గౌడ సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కవ్వాల్ గౌడ సంఘం ప్రెసిడెంట్ కాసారపు పోచాగౌడ్, వైస్ ప్రెసిడెంట్ మెరుగు బాల గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం ప్రెసిడెంట్ మూల భాస్కర్ గౌడ్, పొనకల్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పోడేటి సతీష్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, పోడేటి మల్లేష్‌గౌడ్, ఒల్లాల నర్సగౌడ్, రాసమళ్ళ ప్రశాంత్‌గౌడ్, కవ్వాల్ గౌడ కులస్తులు పాల్గొన్నారు

